అశ్వ—మునీంద్రా! నేఁజెప్పిచెప్పి వేసరితిని. ఆయనఁగానిమ్ము. పోనీ! ఆసత్యవంతుఁ డెట్టివాఁడు?

నార—రాజేంద్రా! ఎంతయని చెప్పఁగలను? అతఁడు రాజకుమారమాత్రుఁడు. కాఁడు చిఱుతవాఁడయ్యు నెంతయో ఖ్యాతిఁజెందినవాఁడు.

శా॥ ఆరూపంబు సరోజలోచనల కాహ్లాదంబుఁ గల్గించునా
ధీరత్వంబరిహృద్భయంకరముగా దీపించునా సూనృతా
చారంబెవ్వరిఁగాని పక్కనుడువఁ జంకించునా ప్రీతియ
య్యారే మిత్రుల నెల్లసోదరులఁ జేయుం జాలుఁగా భూవరా.

అట్టివాఁడింకొక్కఁడు కలుగునా? అయిన— (యోచించును)

అశ్వ—ఋషిసత్తమా! ఇంక నేమో చెప్ప నెంచితిరి.

నార—విశేషమేమియులేదు.

అశ్వ—ఏమో చెప్పనెంచి సంకోచించితిరి. అది సత్యవంతుని విషయమైయుండిన చెప్పవచ్చునేని చెప్పుము.

నార—ఆ సత్యవంతుని గుణములఁ గొనియాడుతఱి మనమున నొకవిషయము స్ఫురించె. అది పలుకుటకైనఁ గొంకెద. ఆయినను దంష్ట్రకార్యమగుటచేఁ జెప్పకుండుట యనుచితము. ఎన్నియో మంచిలక్షణములే కలవాఁడగు లోకమున నుండుట దుర్లభము. ఆ సత్యవంతునికిఁ బెండ్లియయిన సంవత్సరమునకు మృతిగలుగు విధి యున్నట్టు విన్నాను.

అశ్వ
మాళ } హా! హా! (అని చెవులు మూసికొందురు.)

అశ్వ—సావిత్రీ! వింటివికదా! ఇంకఁ జాలింపుము.

సావి—ఏమి చాలింపవలయును?

అశ్వ—ఇంకేమి? అసత్యవంతుని పైఁబడుట.

సావి—అదియొక్కసారికిని జోఁబాలను.

అశ్వ—అయ్యో! పెండ్లియైన సంవత్సరమునకిట్టి దుఃఖముగలిగిన నెట్లు భరింపవచ్చును?

సావి—నా ప్రాప్తియనుకొందును.

అశ్వ—తనయా! ఇంతమూర్ఖత తగునా?

సావి — అయ్యా! ప్రాప్తముఁ దప్పింప నెవరికి సాధ్యమగు. విధి యెట్లువ్రాసియున్న నట్లగు.

అశ్వ — కుమారీ! ఇట్టిచంచలముగల నా యెంగాయకసుతుని గొంతుఁగోసికొనఁబోలునే యీమాటాడకుము. చిఱుతతనమున నీవు ముందువెనుకలు యోచింపక యెంతటిపని పట్టుపట్టినను నేమారక యట్లే పోనిచ్చునా! అకటా! యింక మానుము.

మాళ — నాథా! దీని నింతేల యడుగవలయు! చెప్పినట్లంతయుఁ బోనిచ్చుచున్నావా! ఎనిమిది దినములలో లగ్ననిశ్చయము చేసి మాయన్నకొమరున కిచ్చి వివాహము చేసినసరి. ఇంతటి తల పెద్దతనము లిప్పటికుండియున్న ముందు బాగగు.

(సావిత్రితో)

కం॥ కూఁతురవటంచును జేతః
ప్రీతిన్నను నిన్నినాళ్ళు పెంచినవారిన్
నీ తలిదండ్రుల నెంచక
పోరమున వమానఁబఱపఁ బోలునె తల్లీ॥

సావి — ఉ. అమ్మకు నెల్లకోపమున నాడెదు పోసనమంచు నాఁడె నా
నెమ్మదిలోన ద్రవగతి నెంచితి మోహము సత్యవంతుపైఁ
గ్రమ్మె [illegible] బ్రాప్తము తప్ప నేమిరా [illegible]
సమ్మతి [illegible] మాటలే [illegible]॥

ఇంక మీరు సన్నద్ధులు గాక [illegible]

మాళ — చింతయేమి తీరినది.

అశ్వ — అయ్యో! మాళవీ! ఏదసంతము. ఇట్టుల నెప్పు?

మాళ — [illegible] యేమిమలే! ఇంతచిఱుతప్రాయమున నిట్టిపట్టుదలా?

సావి —

(నిశ్చయము).

అశ్వ — కం. ధీరతయును బలుపంతము
సౌరుజలంపంగ నక్కజంబగు నిటులె
వ్వారును లదన్న మాసదు
నారదుయుక్తిన్ని నేమసంగలవాఁడన్॥

నార— చ. అనవృశలీలనామది౯ నద్భుతమయ్యె నరేంద్ర ధీరమా
ననగద యీవెలందివినినారమె యొందునుసీచరిత్రవె
క్కసమగు నింతభక్తిగలకన్నియకెందు నసాధ్యముండునే
యొసఁగుము సత్యవంతునకయోషక యీతరుణీలలామముఁ

మంచిపోటనేయీ మునిచ్చితిరి. పాతివ్రత్యమఁదప్పింపనగునా? ఇంక యోచింపకుఁడు. భగవంతుఁడున్న వాఁడు.

అశ్వ— భగవంతుఁడున్న వాఁడే
యగునైనను దెలిసి తెలిసి యనుచితమగుపె
న్బాగరునఁ గూపంబునను
ద్దఁగనే భగవంతుఁ డేమొనర్పుం జెప్పుమా ॥

నార— అయ్యో! అటుకాదు. నాకేమో యీతనివలన క్షేమముకలుగవచ్చునని తోఁచుచున్నది. నేనును నాచేతనైనంతవఱకు సాహాయ్యమొనర్చెద. నే మఱియొకసారి వచ్చి సావిత్రితో మాటలాడి నిశ్చయించెద.

అశ్వ— నారదా! భాగ్యము. మీయనుమతి గలిగిన నదియె మాకుఁ గర్తవ్యవిధి గదా?

(నిష్క్రమింతురు).



ద్వితీయరంగము-అడవి.

[ద్యుమత్సేనుఁడు, సానంద, చిత్రాశ్వుఁడు, సుమాలి, ఋషులు, (కూర్చుండియుండ)].

చిత్రా—చూచితివా, సుమాలీ! ఈయరణ్యావాసమే యెంత సంతోషకరముగా నున్నది. పవిత్రములగు కుశాముల సేకరించి, యంతశ్శత్రువుల హరింపఁజాలిన నియమానుష్ఠానము నుపాసించి, పర్ణశాలలలో నధివసించి, సాంగోపాంగముగా నిత్యకర్మవిధి నిర్వహించి, పావనులగు ఋష్యాదుల యనవరత సాంగత్యమున మించిన యీయరణ్యావాసమునకు, కామాద్యరి షడ్వర్గమునకు స్థానభూతమును నిల్లను చీఁకటి నూతిలో ధనార్జనరోగబాధితులై గర్వాంధకారమునఁ గన్నుగానక పాపకృత్యము లొనర్చుటకు నాస్పదమిచ్చు రాజ్యసుఖ మెన్నటికైన నెనయునా!

సుమా—ఔరా! ఏమివైరాగ్యము! ఇట్టియభావంబు నీకు గలుగుట.

చిత్రా—అట్లేల?

సుమా—ఇప్పుడు నీకు రాజ్యమిచ్చెద. గంతులువేయుచుఁబోయెదవో లేదో.

ద్యుమ—సుమాలీ! ప్రొద్దెంతయైనది?

సుమా—రాజేంద్రా! ఎక్కివచ్చుచున్నది.

చిత్రా—ఋషికుమారులారా! మాటలవలనఁ బ్రొద్దుపుచ్చితిమి. ఇంక సమిత్కుశార్థము పోవుదమురండు. (అని ఋషులతో నిష్క్రమించును).

ద్యుమ—సుమాలీ! చిత్రాశ్వుఁడు వెడలెనా?

సుమా—వెడలిపోయెను.

ద్యుమ—నీవేమో యాలోచనము చేయుటకు వచ్చితివంటివి. ఇంతలో ఋషికుమారులు వచ్చిరి.

సుమా—రాజేంద్రా! కోటనుండి నాకు సెలవీవలయు.

ద్యుమ—ఎక్కడికిఁ బోయెదవు, సుమాలీ?

సుమా—సాళ్వపురికి.

సుమా—అయ్యో! అది ఘటకేతుఁడేలు పట్టణమే.

మ. పరివర్తించితి తోడిసోదరమునున్ బాలించి కారుణ్యబం
ధురమైత్రిన్ సమయంగఁ జేసితివి మాదుఃఖంబు లన్నేఁడునన్
వర కే రాజకులాధముండు కపటపూరాత్ముండు దుష్కార్యక
ర్మపరుండౌ ఘటకేతుఁడున్న పురికిం బోవంగఁ గాంక్షించితే.॥

సుమా—రాజేంద్రా! నీమాట నాకుఁ బరితాపముఁ గలిగించె. అనవరతము నమరక్షించుచుఁ దలిదండ్రులవలె నున్న మిమ్ముఁబాసి యాతురాత్ముఁడగు ఘటకేతు నాశ్రయముసహరఁ బోవుదునా ?

కం॥ విడనాడుట మీసంగతిఁ
 గడుకోరికగాఁగ నేను గాంక్షించితినే
 విడరానియొక్క యోజన
 వాడముటఁబొసఁగ నరాజపుంగవ వింటే ॥

ద్యుమ—ఆర్యోడకుండోయిన నిన్నాఘటకేతుఁడు విడుచునా !

సుమా—నేను వానినూరక విడిచినఁగదా !

ద్యుమ—నీయాలోచన యైన నేమి ? ఏమిచేయఁ దలంచితివి ?

[ప్రవేశము: అశ్వపతి, మాళవి, సావిత్రి, ఒకఋషి].

ఋషి—(అశ్వపతితో) రాజేంద్రా! ఇక్కడ నే యున్నారు రండు. (ద్యుమత్సేనునితో) రాజచంద్రా ! మద్రరాజగు నశ్వపతి భార్యయగు మాళవీదేవితోను, పుత్త్రికయగు సావిత్రితోను, మీతో నాకు వచ్చియున్నాఁడు.

ద్యుమ—ధన్యుఁడనైతిని. అశ్వపతిరాజేంద్రా! నిను స్వాగతమడుగఁగాక, పూజయును నేయుదును.

సావి—మాళవదేవీ! సావిత్రీ! ఉపవేశింపుఁడు.

అశ్వపతి
మొదలగు } (కూర్చుండుదురు)
వారు.

సుమా—(స్వ) ఈకన్యక యెక్కడనో చూచినట్లున్నది.

ద్యుమ—చం॥ అగణిత శీలసంపద్ర [illegible] యు భద్రమె
అశ్వ— రాజచంద్రమా
 ధనసమగ్రహాంబునన భద్రమెయూ
ద్యుమ— మీగులఁ [illegible] సుఖియమే
 యాగుఁగద రాష్ట్రమంత్రియును
అశ్వ— సర్వ్యతెయా
ద్యుమ— నీకు రాఁగఁగారణమే
 యగనో,
అశ్వ— నరేంద్ర మిమ్ముఁగనఁ జూచుటె కార్యము
ద్యుమ— నేను ధన్యుఁడన్

కుమా—కం. ఒంటిరిగద,

అశ్వ— ఏమొందితి

కుమా— సందర్శనము

అశ్వ— అయిన?

కుమా— నింకఁ జనవచ్చునె

అశ్వ— (స్వల్పకోపమున) సీ

ఏం దేవరప్పు)

ద్యుమ— నృపసేవుము

తుందుముకీలండు నావిద్యాపకుఁడు

అశ్వ— ఆహా.

ద్యుమ—కుమారీ! ఎంతవిమాషకుఁడైనను గ్రొత్తగ మన యింటికభ్యాగతులై వచ్చి నవారి నిటుహాస్యము లొనరింపవచ్చునా?

కుమా—విమాషకుఁడెప్పుడును సత్యవాది. సత్యేతరము వానికి పుడింపదు.

అశ్వ—ఇక్కను సత్యేతర మేమిగలిగె?

కుమా—రాజేంద్రా! కవలకము. ద్యుమత్సేనుఁడు మీరువచ్చిన కార్యమేమన్న ప్రశ్నముకొలకువచ్చితిననుట సత్యమా?

అశ్వ—సత్యమేయగు.

ద్యుమ—ఉపచారముననే యిట్లాడిన సంమున దోషమేమి కుమారీ!

అశ్వ—రాజేంద్రా! నేనుపచారమున కన్నవాఁడఁగాను. నిన్ను దర్శించుటకేవచ్చితి.

కుమా—అట్లయిన రాజా! ఏదేశమంతయు ఏస్వాధీనమున నేయున్నదా?

అశ్వ—అదియెందుకడిగెదవు?

కుమా—భార్యతో బిడ్డతో నింతమారణ్యమున నున్నవారిని సందర్శించుకొనుటకు వచ్చినాగన్న

ద్యుమ—రాజపుంగవా! ఏకారణమున కేలవచ్చియున్నది?

అశ్వ—సావిత్రీ! ఏయు స్త్రమామలకు వందనమొనర్పుము.

సావిత్రి— (నమస్కరించును).

కుమా—(స్వ) ఇప్పుడు తెలిసె. నది చిత్రాశ్వుని పెద్దపురి. ఈయుపకుమారుఁడు మద్ర రాజని చెప్పినను సావిత్రియని యీకుమారి పేరుచెప్పినను నాకు జ్ఞప్తికలుగదయ్యె.

ద్యుమ—మద్రరాజా! అత్తమామలెవ్వరు?

అశ్వ—నరేంద్రా! ఈయువ మీకోడలు కాఁదగియున్నది.

ద్యుమ—అయ్యో! ఇట్టిదేమి?

కం. దగదొట్టిమృగంబులలో
నెగరోసెడుమాకుఁగోడలేతోడువయగుణా
సుగుణాకర యీకన్నియ
యగుమాకోడలన మేలమాడుటగాదే॥

అశ్వ—తే. గీ. మాతనూజ యొలమి మనసారఁగోరెస్తి
తనయుఁ బెండ్లియాడ మనుజనాథ
పరిణయంబు పొందవచ్చితి మిదియు ని
క్కమ్ముగాని కేరడమ్ముగాదు॥

ద్యుమ—మనుజచంద్రా! నిను సంశయించి యాడినమాటకు ననుక్షమింపుమని వేడుకొనుచు నీమాట యెంతనమ్మదమనినను విధిబలమున మాకుఁగలిగియున్న దుష్ప్రాప్తి పిందలంచినవెంత సంతోషము మాకుఁగలుగునోయను సంశయముతప్పక పొడముచున్నది. రాజ్యభ్రష్టులమై యరణ్యమునఁబడియున్న మాకీయుత్కృష్టభవము!

అశ్వ—మానవేంద్రా! సంశయింపకుము. ఈకన్య నాకు సావిత్రీదేవి వరప్రభావమునఁ గలుగుట సావిత్రియనఁబరఁగు నీకన్యకు దైవయోగమున మీకుమారునిపై మదిగలిగి యున్నది.

కం. అన్నన్న యరణ్యంబున
నున్నాఁడన రాజ్యమేలుఁగ కున్నాఁడననే
మన్ననఁజిత్రాశ్వుండే
మన్నాఁడుండనియె ధీరమానసకంటే

కావునఁ బరిణయించొనర్పుటకే తోడ్తెచ్చితి. నాయాన విశ్వసింపుము.

పాన— సీ. అమ్మాయిసావిత్రికమ్మందు [సరసుఁబిలిచి] సేకుమా
తలనిమిరి
తనయుపై మదియెట్లు తవిలెఁ జెపుమ
సావి— యమ్మరో దైవయోగమ్మునఁ బ్రభవించె
ఘనమోహ మది బ్రహ్మఘటనమ్ము
పాన— అత్తమామలమన్న నంధులమేమమ్మ
సేవపుట్టకొల్వ నిచ్చగింతె
సావి— ఏవగింపఁగఁబాప మెనయదే శుశ్రూష
యొనరింతు నెవ్వనా యోపినంత

సావి— యీకాలములె మాకు నాహారమిందునీ
కేలీల రుచియింపఁజాలునమ్మ

సత్య— పాలుపారమీరలు భుజియింపఁ గలపదా
ర్థమెనాకుఁ బరమామృతమ్ముగాదె

సావ— వనిరాజ్యహీనుఁడై వనరువాని జరించి
యేమిసుఖంబునీ వెనసెదమ్మ

సావి— సతతంబు భక్తిమైఁ బతికిని శుశ్రూష
సలిపెడు సౌఖ్యంబె చాలునమ్మ

ద్యుమ— అలివేణి నీవుమాయమ్మవుగానిన్ను
దిలకింపఁ గన్నులు గలుగవకట.

శైవ— యింతటి పతిభక్తి యొసఁగునే పరమాద్భు
తమునించె నీచరిత్రములతాంగి

సావి— తే. గీ. తల్లి నన్నింత కొనియాడఁదగునెనీకు
నెనయెప్పుడమిఁ బతివ్రతలనెడువారు
వారికే కనుంగనఁగట్టు పట్టు పేసీదు
మహిత ధీరపాతివ్రత్య మహిమగాదు.

ద్యుమ— ఆహా! దైవమునకిప్పుడు మాపైఁ గరుణగలుగుచున్నది. సావిత్రీ! మన మీయడవులలోఁబడిన యిడుమలన్నియు నేఁడే తీరెను.

శైవ్య— రాజేంద్రా! ఇంకాలస్యమేటికి? ప్రయాణమునకు కాయితమగుదము. మీరలు సహా మాకిటికి విచ్చేసి నన్ను కృతార్థునిగా వింపఁగలరు.

ద్యుమ— రాజచంద్రా! నీయాదరణమగణ్యము.

ఉ. పెక్కువగాఁగనించితివి విశ్రుతసత్ఫలసన్నిపల్లవా
స్నెక్కువయైన నీమనవిమాత్రమునన్ పఁగపిన్నపింతునేఁ
డక్కట రాజ్యబాహిరులమై కనుఁగన్నులు గానకున్న మే
మెక్కడ పెండ్లి కేయరుగుటెక్కడ మమ్ముఁమన్నింపుభూవరా!

శైవ్య—

చం. విడువక భక్తిమైఁబురికి వియ్యమువారలు నేను రేపఁగా
నడుగుటసంగనెందు విధియాట వచించినంతెకాని మీ
తొడరులెటుంగనే సమయమెంచిమె వెంటనెనాతనూజనేఁ
డెడపక యిందెనీసుతునకిచ్చి వివాహమొనర్పఁ దెచ్చితిన్!

కాత్రునన్ను నిత్య క్షమింపవలెను. రాజేంద్రా! నీ రెవ్వరో వా వానిచేత నిసుకొన కొసంగి పరిణయ మహోత్సవ మొనరింప సర్వసన్నాహముతో వచ్చియున్నాడో? చతురంగబలములను కూడ బేరాగలరు.

అనుబంధము 20.

ద్యుమ—రాజచంద్రా! నాకొడుకు నీ వ్యాఘ్రరూప మగుగదా! మీయనుగ్రహమునకు నే గృతజ్ఞుడనై యుండగలవాడ. కాని మీరుంచినంత మహోత్సవ మొనరించుటకు నే నుండబడ మనుసంపుటమాత్రము సమకూర్చింపను. అరణ్యమున నాకలముల దినుచున్న మాకు మహోత్సవములా? మాకు దగినకొలది మర్యాదలు మాత్రమే యుండనిమ్ము. అదిగాక మాకుమాధవితో నాలోచింపలేను. ఇంతలోనే యాతడు వచ్చును.

సుమా—రాజేంద్రా! మీకొడుకు నడుగకలసినపని తేలేను.

ద్యుమ—సుమాలీ! అట్లగునా? వాడేమనునో?

సుమా—ఏమైన ననిన నాకొక యుపాయమున్నది.

ద్యుమ—„పెండ్లిసందడిం బెండ్లికొడుకు నేమఱచిర"న్నట్లంత యాతురతయేల?

సుమా—నేను తరవాతిని. నాకొక మంత్రము తెలియును.

ద్యుమ—ఏమిమంత్రము సుమాలీ?

సుమా—అదియొక్క నడుమంత్రము మంత్రము. చతురక్షరి.

ద్యుమ—ఏమిటిదది?

సుమా—„పెద్దపులి" ఇదియేమంత్రము.

సావి—(యోచించి చిఱ్ఱుపిక్క చెప్పుకొని నిగ్గుపడును).

ద్యుమ—పెద్దపులియేమి? నీమాటలు చిత్రములుగానున్నవి.

సుమా—పెద్దపులి మహాత్మ్యమింతని చెప్పవచ్చునా? దాని చర్మము మంత్రమూర్తియగు శంకరునకుడుగర. జ్యోతిశ్శాస్త్రజ్ఞులు మాటలమలుగల్పించి దీనియందుద్భవించిన యొకదాని రెండు పాదములను మఱియొకదాని మూడుపాదములును గొని నడుమ నెనుబోతు నాల్గుకాళ్ళ నిలికించి గ్రాసునకొంతెంచిరి. ఛందశ్శాస్త్రజ్ఞులొక మనోహర వృత్తమునకు దీని పేరిడి పలుమాఱు వాడుచుండిరి. దానినించుక ముఖభంగముచేసిన గలుగుదానికి మహపురుషులు పేరిడిరి. మఱియు పెద్దపులి నేర్పడు గణమును బంగ్రమున నిచ్చిరి. యోచింపగా పెద్దపులియు నశ్వపతియు నొకటే గణముగదా? (తనలో) అయిన „అశ్వపతి" ముఖభంగమైన శ్వపతియనుగాని గళపతి కాజాలదు.

ద్యుమ—ఏమిసుమాలీ! నీయర్థములేనిమాటలు?

సుమా—అర్థమున్న మనీయనర్థములుండునా? మాకేల? మీరింక పెండ్లిపనులు చేయుడు నేనింతలో వచ్చెద. (నిష్క్రమించును).

తృతీయరంగము-అడవి.

[ప్రవేశము: చిత్రాశ్వుఁడు (సమిత్కుశలతో)]

అనుబంధము 21.

చిత్రా—సీ. పరిపాలన మొనర్పఁ దరుగిరుల్ నిండిన
త్వాలవు నిండెడిమహా విపినమయ్యె
వనయుంబు రాజ్యతంత్రాలోచన లోసంగు
మంత్రులు శబర కుమారులైరి
జతఁగూడి వెన్నాడు చతురంగ బలములీ
మిలిమిలాలు కానన మృగములయ్యెఁ
గసిడీల వలచేతియసి ద్రిప్పి నటుకాడ
శత్రువులీకుశల్ సమిధలయ్యె
తే. గీ. ఎన్నినాళ్ళని యీరీతి విన్నఁబోయి
నెవ్వగలడంతు నన్నింతలవ్వసేయఁ
గ్రూర దైవంబు నకునెంత వైరమో గ్రు
యుంగఁగటకటమొంతని యంగలార్తు||

అకటా! ఎన్నిదినములని యీదుఃఖమును భరింపవచ్చును. విధికింతకక్కటికము లేని సంగ యుండునా? నాకలికంద్రములఁబాసి పోకఁజాల. ఊండి వారిసుఃఖమును జూడఁజాల భోజనశయనాదులు మొదలగ్గాని యన్ని కార్యములఁ గకలము పరాధీనత గలిగించి బ్రదుకు నిరర్థకముగాఁ జేయుఁగా యంధత్వము? అగ్ని మూడినపుడంతయు హృ దయము కుమిలిపోవుగదా? అక్కటా! అంధత నేమనవచ్చును! ఎట్టిరోగమైన నెట్టిబాధయైనఁ దాళవచ్చుఁగాక కన్నులు లేకున్నమాత్ర మోర్వఁదరముగాదు. తాఁజూడఁజాలమిచే వచ్చినవారిఁ దెచ్చిన వస్తువుల వీరెవ్వరది యేమని యొరులఁ నడుగ వారు చెప్పుకొనునప్పుడు గలుగు బాధ్య చెప్పశక్యముగాదు. ఎల్లవేళల భుజియింపఁగల పదార్థములగ్గడింప వలసివచ్చినందుకై యొరులు విసికికొందురో యని భీతిల్లి కలఁగుట చెప్పనలవిగాదు. గ్రంథాంతర భావములు వినఁగోరి యొరుల జమ్మతున్న మాటిప్పుడు తీరకున్నదని ప్రాణములఁ దలఁకింపఁగలను. ఎంతయుత్త సరములఁబోవలసిన పనియున్నను విడిచికొని పోవువారు సందర్భింపని పేళ నయ్యయ్యో! యిట్టియిడుమలనొంది పదుసంతాపము వహింపఁదీరును. ఇట్టిపరాధీనతతో నాపితరులు కనరుచుండ వారి విడువఁగలనా—మరణమొందఁగలనా?

సీ. పోషించి యొరుఁడింత చూపెఱిప్పఁగాని
తనవారిఁ బెరవారిఁ గనఁగలేము
యిదియిట్టిదని లాతు లెఱుఁగఁ జెప్పఁగాని
యేపదార్థము భుజియింప లేము
పలువారు చదివిచెప్పఁగాని సద్గ్రంథ
సముదాయ మింపైనఁ జదువలేము
దయనొరుల్ గేల్పట్టి దారికీడ్చఁగాని
యడుగులు నాలైన నిడఁగలేము
తే. గీ. సంతతానంత దుఃఖమగ్రాంతమయిన
నారత వ్యథయవిరత పారతంత్ర్య
మార ననిశంబు మరణంబె కోరఁ జేయు
నంధతయయారె వలఁబదయ్యారుల కెన॥

అక్కటా! రాజ్యము గోలుపోయినమాత్రముననే కన్నులుపోయినట్టి పుత్రద్రోహము మూరిరాసురాత్మ నంపినవింటి మే? అట్టపకపంక్తి మెడపైఁ బలపెట్టుకొనియుండి గి దీర్పలేక యనాధగతియున్న క్షత్రియనాథుఁడనుమేమి? గొప్పకును గాదిప్ప గానుట కేమఁగాఁదీయ సంకటదియు నంధజనకులఁ జాసిపోవఁజాలని నగ కేనుచేయుదు? అహా! రోదసీపరిపూర్ణ కృష్ణాంధకారమధ్యమున కోపంబెముఁన కాలకాలమగు నాకిలిప్పఁజీ సమీపలపైనుక్కు చూపఁ బోప్పుడిదియు. శత్రురాజుల కీర్తిపమల్ప స్వర్గసంగి గాడి వాఁడిచూపు నాకిది వాలమిప్పటి కళలపైవాఁడి చూపుచున్నది. ఔరా! విధికృత్యము? ఇదియున్నియు నటుండఁ బ్రోత్సహనియున్నంతలోఁ గృపాండి యుండుమనన్న నామనంబెట్లటులల్లన నాడుచుఁ బంపిత చింతాజ్వాల మైగ్రుచున్నది. ఎంత మట్టమన్నను సావిత్రిపైఁ జింతమానను. సావిత్రమానిప ధర్మపైనా రయులనియుంతె యూఁడిల్లుదమన్నను నూఱడిల్లనిష్యము. ఆ కన్యపై నెంతమనసులు పుట్టఁజెల్లునే? ఘోరారణ్యమున నాకిలమందిని బ్రమసినాకును నా రాకాసుధాకరాననకును నెక్కడితారతమ్యము? అకస్మాత్ దర్శనమాత్రమున నాలితక్రమము ప్రతిజ్ఞయొనర్చి నన్నుఁగాఁకోరులఁ గోరనని యాచెలి పచించిన మాటలన్నియు నిక్కమని విశ్వసింప వచ్చునా? కామము సుఖముతో సుఖ్యవించి క్షణములో నశింపవచ్చును. మోహ మున నెన్నిపట్టుల నట్టిదిరయేయును. ఘోరారణ్యమున శాపిల్లాలము పిలిమికొనివచ్చిన కాలమున నెనోకళ్ళన నిక్షుకృత్యమునకు మెచ్చి యుప్పదుఃఖించిన సంతోష మునఁ బాడమినత్క్షణిక మోహమున మందు వెనుకలు యోచింపక యుత్తియాపలు కులాఁడి యాడినమాటలన్నియుఁ గప్పనిమాటలని నేఁబాటింపవచ్చునా? ఇట్టియని యత స్నేహములు కనుకప్పన వెంటనే నశింపవా?

ఉ. పన్నగవేణి నాయెడల బాళిరహింపఁగ నాఁడు వెంటనే
తన్ను వరింపుమంచుఁ దలిదండ్రులయొద్దకు రమ్మటంచు న
న్నన్నివిధంబులన్ బిలిచె నక్కట యాతమి నేఁడునుండునో
కన్నడచేయునో మఱలఁగానఁగనైననులేదె దైవమా॥

నాఁడే యారమణీమణి తలిదండ్రులయొద్దకుఁ బోతినైతిఁగదా! అయ్యో! రాజ్యము నాసి జననీజనకులతో నరణ్యమునఁబడియున్న నాచరిత్రము వినిన యాలోల లోచన తలిదండ్రులు నన్నాతలినానన చేపట్ట సమ్మతింతురా? సమ్మతింపకున్న నాయతి వేరే యేమిసేయఁగలను? ఇదివఱకే యాపంకేరుహాననకు వివాహమైయుండిన నుండవచ్చుఁగదా! నాపై మోహాతిశయమున నన్నుఁగాంచిన మాత్రముననే యుక్తాయుక్తములు విచారింపక యాతన్వంగి పిలచెను సర్వలక్షణసంపన్నుఁడైన వాని కవనికిన వాక్యసౌందర్యము యాలవికపనితో నెనస్న నాకొఱకై యాతన్వి యుండునా? ఇదేమిమాట! అనింతియులేక మహిమాలి శయమునగల యొరాకుమారున కారమణీమణి యీవఱకె యంగికరించి యనంతసుఖముల నిచ్చుచున్నదో. నేటిలనై పలవించుచున్నాఁడఁగాక. ఆహా! అప్పుణ్యాత్ముఁ డెవఁడో?

సీ. కిన్నెరవాణి యల్లముద్దు పలుకులు వినఁగల్గు
పొలుపొందించిన మహాపుణ్యుఁ డెవఁడొ
తమ్మిమోముబోణి కౌఁగిలింగ సుఖంబు
నలరఁగాంచిన సుందరాంగుఁ డెవఁడొ
హరిణాక్షి యాస్యకమలంబు ముద్దాడు
మహిమఁ గల్గినయట్టి మహితుఁ డెవఁడొ
జలజాక్షి వెలలేని వలపు మోహమునఁ దగఁ
దనుభాగ్యముఁ గన్న ధీరుఁ డెవఁడొ

తే. గీ. చంద్రవదనతోఁ దనివి సర్వాంగములను
గూడి యనుపమ సుఖంబుల నలరఁ జేయఁ
గోలుకొనియాకె యానంద జలధిలోల
నాడినట్టి మోహనాంగుఁ డెవఁడొ॥

అయ్యో! యప్పుణ్యము నాకుఁ గలుగునని నమ్మితినే. ఎట్టి కోరిక. ఆయుష్షుండగ యింక మఱవలేను. అయ్యో! ఎట్లు మఱవఁగలను? ఆరూపమును మఱతునా? ఆయాదరణము మఱతునా! ఆమృదువు మాటల మఱతునా? ఆయాలింగన సుఖంబు మఱతునా? ఆనాఁడిచ్చిన వెలలేని ముద్దుల మఱతునా? ఏమిసేయుదు! ఏదియు చినను నాకాంతామణి మోహపుఁజూపుల నెట్లుమఱతు?

సీ. పులిరాకఁ బరువెత్తి నలుదిక్కు లవిభీత
హరిణి నాఁగనిన దెప్పరపుఁజూపు
ఎదు రేగు ననుగాంచి మదిభీతియును బ్రేమ
గలయంగఁ గనిన బెగ్గలపుఁజూపు
పులిఁజంపి తెలిసితుఁ దెలియని గతినున్న
తఱినన్ను గని తత్తరపుఁజూపు
గనుసన్న నొకయింత గమకించు వేళన
దనివిత్తుఁగనిన చిత్తరుపుఁజూపు
తే. గీ. శ్రమము దీఱఁగ నేలనఁ జాలిమాట
లాడనా కన్నులోచన యనుటసార్థ
కముగ నానంద బాష్పములు నుఁగఁగనిన
మగువ మోహంపుఁజూపునే మఱువఁగలనె.

రెండియు

సీ. వెడలి పోదు నన్నఁ బ్రేమంబుఁ బాలయల్కఁ
గలపు దైన్యముతోడి వాఁడిచూపుఁ
ననమాట కంటకమున్న నను నిల్వుమని వేఁడు
పగిది దెల్పెడు నిడువాలుచూపు
నా మోహ మెఱిఁగింప నా మోవి మునఁగన్ను
లరమూసి కనిన యయ్యారిదిచూపుఁ
దినతగ్గికంప్రములొద్దకు నన్నుపిల్చువో
ముసినవ్వు వెన్నాను ముద్దుచూపు
తే. గీ. తెరలి చనువేళఁ బలుమాఱు తిరిగితిరిగి
యుపలి ననుఁజూచుచో నిట్టిదట్టి దంచు
నెంచరాని కడంగి వర్ణించరాని
మగువ క్రేగంటిచూపు నేమఱువఁగలనె.

ఆ కళంకమణి కలలేని కొలఁదప్పటికి నాకన్నులకుఁ గట్టినట్లయియున్నదే. ఏమి చేయుదును. (ఉస్సురని కూరుచుండి కన్నులుమూసి యొక్కింతూరకుండి) హా! సావిత్రీ! ఇన్నిదినములకు నీకనుగ్రహము కలిగెనా! నాపాలిభాగ్యలక్ష్మీ! మాసావిత్రిం దలఁచుకొనివచ్చితివా! నిన్ను కరవాలమున ఖండించితిని. (అని లేచి కన్నులువిచ్చి) అయ్యో! నాగతి కేమనవలయు. కన్నులుమూసి సావిత్రిం గాంచుట నిద్రలేని కలఁ గాంచుట యయ్యెఁగా? నాకట్టిభ్రాంతి.

[ప్రవేశము: పస్తున్నట్టున్న యొక వృద్ధబ్రాహ్మణుఁడు.

† [illegible]]

అనుబంధము 33.

బ్రాహ్మ— చాలబాధఁ బొందినాఁడ [illegible]
చాలుననిన్న గావుమింక [illegible]
యూరకించి [illegible]
ఖాలిఁదీర్చువారలె [illegible]
పాతకమ్ముఁ గానలోన [illegible]
[illegible]
బ్రహ్మమాన [illegible]
[illegible]

ఎవరయ్యా యిక్కడ? సాళ్వపురము [illegible] అహా!

చిత్రా— నీ వెవరవు.

బ్రాహ్మ— వృద్ధబ్రాహ్మణుఁడను.

చిత్రా— అది చెప్పనక్కఱలేదుగదా! ఏ యూరు!

బ్రాహ్మ— మద్రపురి.

చిత్రా— మారాజు అశ్వపతిగదా? అతనికి [illegible]

బ్రాహ్మ— అతని పురోహితుఁడఁగదా!

చిత్రా— అతనికి సావిత్రియను కూఁతురున్నదే [illegible] నా!

---

† ఇది నాదనామక్రియరాగము-ఆదితాళము [illegible] ద్రయోదశ ఖండంబున సమస్తము. అపూర్వము.

బ్రాహ్మ—అయ్యో! అయమక్రోశకే నాకింత భయమవచ్చినది.

చిత్రా—బ్రాహ్మణా! అదియేమి ?

బ్రాహ్మ—అకట! నీకెందుకు? మార్గము చూపరాదా? లేకున్న నాకుఁదెలియకనరాదా?

చిత్రా—బ్రాహ్మణా! కలఁతచెందుచున్నావేల. కొంచెము విశ్రమింపుము. నేను నీకవశ్యము సాళ్వపురి మార్గము చూపఁగలను. (సమీపమునకుఁబోవు)

బ్రాహ్మ—అయ్యో! ఏమిట్లు సమీపమునకు వచ్చుచున్నావు? నిన్నుఁజూచిన భయమగుచున్నది.

చిత్రా—బ్రాహ్మణా! భయపడకుము. నే సద్వంశ సంభూతుఁడ.

బ్రాహ్మ—అయ్యో! ఇట్టి సద్వంశ సంభూతులే దారిలో నెన్ని నాకపనయమునుఁ గావించిరి. నే బ్రాహ్మణుఁడనయ్యా! నాయొద్ద నేమి యులేదుసుమా.

చిత్రా—అయ్యో! భూసురా! ఏటికిట్లు భయపడెదవు? మద్రపురీ వృత్తాంతములు కొన్ని నాకుఁజెప్పి పుణ్యముఁ గట్టుకొనుము. నిన్ను సాళ్వపురికిఁ బంపెద.

బ్రాహ్మ—అయ్యా! దారిఁజూపుటకు లంచమడిగెదవా! నీ వసనముఁజూడ నీవు నన్ను సాళ్వపురికే పంపుదువో—యమపురికే పంపుదువో సంశయముగా నున్నది. సమీపమునకు మాత్రము రాకుము. అంతయుఁ జెప్పఁగలను.

చిత్రా—బ్రాహ్మణా! ఇట్టిదియుంగలదా? ఇందే యుండెదనెమ్ము. కూర్చుందుము. సావిత్రిఁగూర్చి నీకు బాగుగఁ దెలిసినంతవఱకు జెప్పుము?

బ్రాహ్మ—అదేల యడిగెదవు? నీ వెవఁడవు!

చిత్రా—నాసంగతి యటుండనిమ్ము. నేనడిగినదానికి బదులుచెప్పుము.

బ్రాహ్మ—నేమొదటఁ జెప్పను. నీవే ముందుఁజెప్పుము.

చిత్రా—ఆమెకు వివాహమైయున్నదా? (స్వ) సర్వేశ్వరా! నిర్వహింపుము.

బ్రాహ్మ—అయ్యో! అవివాహముననే యున్నది. ఆమె మిత్రాశ్వుఁడో—స్వత్రాశ్వుఁడో—

చిత్రా—చిత్రాశ్వుఁడు.

బ్రాహ్మ—కాను చిత్రాశ్వుఁడు మఱి—నిత్యకంటకుఁడో—సత్యవంతుఁడో—

చిత్రా—సత్యవంతుఁడు.

బ్రాహ్మ—ఎవఁడో యొక్కఁడెఱుఁగను! వానిపై మనసుఁగలిగియుండెను. తల్లిదండ్రు లెంత చెప్పినను వినక మూర్ఖభావమున నుండెను.

చిత్రా—ఇప్పు డేమయినది.

బ్రాహ్మ—నే నీకో యుపాయమెువచ్చునంతకు గనిపెడెను.

చిత్రా—ఇప్పుడు వదలెనా ?

బ్రాహ్మ—వదలియుండదని నేను సాళ్వపురికిఁబోవుచున్నాను.

చిత్రా—పార్శ్వపురికేమకు !

బ్రాహ్మ—అందు ఘటకేతుఁడను ధర్మాత్ముఁడు రాజ్యమేలుచున్నాఁడఁట. అతనికొడుకునకు సావిత్రినిచ్చి వివాహముచేయుటకు—ఏమయ్యా! ఏట్లుచూచుచున్నావు! నేను దీనబ్రాహ్మణుఁడను వారియొద్ద నేమియు లేను.

చిత్రా—బ్రాహ్మణా! ఘటకేతునికొడుకునకుఁ బెండ్లియాడుట కా సావిత్రి సమ్మతించెనా!

బ్రాహ్మ—నేనుండలేదా సమ్మతింపఁజేయుటకు ?

చిత్రా—ఏమి చేసితివి ?

బ్రాహ్మ—ఆ సత్యవంతుని సంగతి తెలిసికొనరమ్మని మహారాజు నన్నంపెను. పోయి పట్టుపోయి యెదురొకని సంగతిఁ జెప్పి యాచించితిని.

చిత్రా—ఏమిచెప్పితివి ?

బ్రాహ్మ—అదియంతయు వినవలెనా! అమ్మా! మగల సమీపమునకు రాఁబోదని తో నేఁబోయెదను (అని లేచుచుండె)

చిత్రా—బ్రాహ్మణా! కూరుచుండుము. నీ సంగతంతయు. నను సమస్కరించితేఁ జెంతయు నేమిచెప్పితివి చెప్పవా?

బ్రాహ్మ—(కూర్చుండి) చేసిన పాపము చెప్పనలవియగునా. కాఁబట్టి చెప్పెదను. ఆ సత్యవంతుఁడు [illegible] చచ్చునని తెలిసికొని [illegible] మీకిచ్చుటకు [illegible] యెట్లున్నదో తెలియుకుండఁబోయినాఁడని చెప్పి సరి [illegible].

చిత్రా—(లేచి) హా! సావిత్రీ? ఎంతపని! [illegible] నిన్నేమి చేసితిని! ([illegible] పడును.)

బ్రాహ్మ—ఓకో ఏమిటిది. ఇదేమి. ఎంతపని చేసితిని! చిత్రాంగీ! (కన్నీరొత్తుకొను గడ్డమును. తలను [illegible] విడిచి సుమతిఁ బిలుచును).

చిత్రా—సుమతీ!

సుమ—ఓ !

చిత్రా—ఏది చిత్రము వేసితివి? ఇట్లుల యుంచితివి?

సుమ—నీవు చెప్పినప్పుడు ఖైరాగ్యమునకు తగిన మాటలాడితివి. [illegible] పురి స్వర్గాంత మెట్లున్నదోయని యుత్తరిసిరి.

చిత్రా—సుమతీ! నాకెంత మూర్ఖతనము తోఁచినది? [illegible] ఎంత వైరాగ్యము [illegible] నా వివాహము [illegible] కాలమే యవ్వచున్నది. నిక్కము సుమతీ !

సుమ—ఇప్పుడా సావిత్రియు [illegible] చెల్లెలు [illegible] !

చిత్రా—సుమతీ! ఇట్టివారలు [illegible] !

సుమా—ఇప్పుడున్న స్థితిలో నాయుబలవచ్చినను వళదంముప్రకారంబోలు?

చిత్రా—అయ్యో! మిత్రమా! ఆసతీమణి వర్ణనమునకై యిప్పుడేమిచ్చిన నిత్తునుగదా!

సుమా—సత్యవంతా! నేనిప్పుడా సావిత్రింగొచ్చిన నాకేమిచ్చెదవు?

చిత్రా—సుమాలీ! ఏమనుచు హాస్యము చేసెదవు?

సుమా—ఆసావిత్రి యిప్పుడు మనపట్టణాలకే వచ్చియున్నది. పోదమురమ్ము.

చిత్రా—సుమాలీ! నీవు సమయము నెఱుఁగక నవ్వులాడెదవు సుమా!

సుమా—ఇంతలోనే నిలకేమిసమయము? లగ్నమునకంతయు సిద్ధము చేయుచున్నారు. రమ్ము.

చిత్రా—ఇంకొక్కగడియ నేను నాకుఁ గోపమువచ్చును.

సుమా—నేనందుకు ధూపము చేయఁగలనురమ్ము. (ఈడ్చును).

చిత్రా—(కోపమున) నేనిప్పుడురాను.

సుమా—నీవు రాకున్న నేనుపోను (పట్టిలాగును).

చిత్రా—నీదేమి శనివేషమోయి!

సుమా—శనివేషమా? ఆశని యిప్పుడే రాశినున్నాఁడు! ఇదివఱకు సింహారాశినుండెనో? ఇప్పుడు కన్యాముఖుఁడైయున్నాఁడు. మిగుల దృష్టిగలిగియున్నాఁడు. మీతండ్రి కలుచుచున్నాఁడు. పోవుదిసుమమ్ము. (పిలుచుకొనిపోవును).



ద్వితీయాఙ్కము-తురీయరంగము.



పర్ణశాలలో వివాహ వేదిక.

[ప్రవేశము: ద్యుమత్సేనుఁడు, అశ్వపతి (పీఁటపై) చిత్రాశ్వుఁడు, ఋషులు].

ఋషులు—(మంత్రములు చదువుచుందురు)

(సానందా మాళవి పులకితవపుస్సు సావిత్రింబిలుచుకొని వచ్చును).

మాళవి—(సావిత్రిం జిత్రాశ్వు దక్షిణభాగమున నొకపీఁటపైఁ గూర్చుండఁబెట్టును. మంత్ర పఠనము జరుగును.)

అశ్వపతి / మాళవి } (సావిత్రిని చేతులలోనుంచి)

సీ. వయఃశీలురౌ సానందాద్యుమత్సేను
లారమా వియ్యము వారలార
సావిత్రీ దేవి మహావరంబునఁ బుట్టి
యొసఁగు సావిత్రి మా యేకపుత్రి
సానురాగమునఁ బదునాఱేండ్లు పెంచిమీ
తనయునకొసఁగితి మనఘులార
మీకొప్పగించితి మాకన్న నేఁడు మా
తనయ నాటింక మీతనయగాని
(సావిత్రిని వారి యొడిలో నుంచి)
తే. గీ. ముందు వెనుక తెలియంగని ముగ్ధ బాల
అలతకోర్వని సుకుమారి యనసురాలు
కపటము లేక గ్లస్గ్లసఁబనులు నేర్పి
కటువుఁ బాలింపుఁడో దయాభరణులార

ద్యుమత్సేనుఁడు—రాజపుత్రా! మీరింత చెప్పవలయునా! మా తనయకంటె నింకఁ దెక్కు—డుగాఁ జూచుకొందుము.

సానంద ద్యుమ }

సీ. ఘనశత్రు దుష్కృత్యమునఁ జీకులగుమాకు
సిరిసంగతియుడంగ సరకుగొనక
తులలేనివలపూని మలయమ్మబలుప్రేమ
కలిమిఁగన్నపొలంతి లలినొసంగి
దయమానిలయమానతమనూనవిభవాలి
శ్రేయమూస వియ్యముసలుపు వామ
నయనసావిత్రి మాసయనన్మైనయకీర్తి
స్వయంబుఁ [illegible]మిమీరాదమఱవుఁ

(సావిత్రిసంబోధించి)

తే. గీ. డమ్మరావమ్మ మాయమ్మయన్నమిన్న
నిన్నునోచన్మైతిమి కాంచగన్నలారి
పెట్టపట్టితి మాపట్టిదిట్టవౌచు
గట్టుపట్టిచేపట్టు నీబొట్టుఁ గాచు.

1వ ఋషి—ఇంకవేళయయినది. అగ్నిసమీపించినది. (రెండు నిమిషములకు నారకి పెండ్లి సంవిధానములు సేయుదురు).

1వ ఋషి—సుమంగలీరియం వధూరిమాం సమేతపశ్యత!
సౌభాగ్యమస్యై దత్వాయథాస్తం విపరేతన ॥

2వ ఋషి—తేభింవాసు జనయంతి దేవాః। తాంస్త్వమాపాః పరావోవదంతి।
సానోమంద్రేషమూర్జం దధాన ధేనుర్వాగస్మానుప సుష్టుతైతు॥

3వ ఋషి—ధృవం తే రాజా వరుణో-ధ్రువం దేవో బృహస్పతిః।
ధ్రువంత ఇంద్రశ్చాగ్నిశ్చ రాష్ట్రం ధారయతాం ధ్రువం ॥

అశ్వపతి మాళవి } (యిరువురులేచి సావిత్రిం బిలుచుకొని)

కన్యాం కనకసంపన్నాం-కనకాభరణైర్యుతాం ।
దాస్యామి విష్ణవే తుభ్యం-బ్రహ్మలోక జిగీషయా ।
కన్యామమాగ్రతో భూయాత్-కన్యా మే దేవి పార్శ్వతః ।
కన్యా మే సర్వతో భూయా-త్త్వద్దానాన్మోక్షమాప్నుయామ్ ।
విశ్వంభరః సర్వభూత-సాక్షిణ్యస్సర్వదేవతాః ।
ఇమాం కన్యాం ప్రదాస్యామి-పితౄణాం తారణాయ వై

కన్యాం సాలంకృతాం సాధ్వీం-సుశీలాయ సధీమతే ।
ప్రయతోఽహం ప్రయచ్ఛామి-ధర్మకామార్థ సిద్ధయే ।
శ్రీమన్నారాయణ స్వరూపాయ-శ్రీమద్ద్యుమత్సేనపుత్రాయ ।
చిత్రాశ్వాయ శమాదిలక్ష్మీ-స్వరూపాయ తుభ్యంప్రజా ।
నాహార్యకామః పతిసావిత్రీమిమాం-తుభ్యమహం సంప్రదదేనఘ ॥

(అని సత్యవంతునికి ధారపోయును.)

చిత్రా—దేవస్యత్వా సవితుః ప్రసవే అశ్వినోర్బాహుభ్యాం పూష్ణోహస్తాభ్యాం ప్రతిగృహ్ణా ॥ (అని గ్రహించును).

3వ ఋషి—ఇంక నలుగులు హోమములు కానీరు.

1వ ఋషి—విశేషముగా ముత్తయిదువులు లేరే!

సుమా—నేనుండలేదా! పెద్దము తెమ్మనను. (మాలిని. సానందలు హారతి పళ్ళెములు పట్టుకొని అంగనలు పాటలు పాడుదురు).

అనుబంధము 23.

—() ద్వితీయాఙ్కము సమాప్తము ()—



శ్రీ

సావిత్రీచిత్రాశ్వ నాటకము

తృతీయాఙ్కము-ప్రథమరంగము.

పర్ణశాలముందటిస్థలము.

[ప్రవేశము: చిత్రాశ్వుఁడు, సావిత్రి (నడచుచు).]

చిత్రా— ప్రియసఖీ! చూచితివా! ఇప్పుడీవనంబున మసలుచున్న సుఖమనిపించును. ఎంతో సంతుష్టి పొందియున్నాను. ఇదియంతయు నాగరికులగు మహారాజ్యా ములచేఁ జిక్కిన దయలేని మానవులు సుఖదుఃఖముల తారతమ్యము తెలియ నేరా రియుండవలయుఁగాక, గగనోన్నతములగు సౌధశిఖరములయందు బంగారుతూగుటుయ్యాలలో మణిభూషణములు పట్టుబట్టలు ధరించి ప్రియసమానులతో విహరించు రాజులకును. ఖరవృక్షకంటకములలో నెల్లవేళల పరితాపములను జెందియుఁ గాననమాత్రమే కన్నులఁ జూచియుండు నాటవికులకు నించుకైన భేదము లేదని తోఁచుచున్నదికదా!

సావి— ప్రాణనాథ! తలవాకిటఁ బడినట్లంతయు, దానికే సంతుష్టినందుదురు. సంతుష్టియే సుఖమునకు మూలము.

చిత్రా— ఇదిచూచితివా! ఈపక్షులెవియో కిలకిలారావముఁ జేయుచున్నవి.

సావి— ఇవి చక్రవాకదంపతులుగదా!

చిత్రా— మఱియేమిటన్నవి?

సావి— సాయంకాలమయినందున దీనభావముఁ బొందినవి!

చిత్రా— ఆహా! అప్పుడే సాయంసమయమాయెనా! నిజముగదా!

మ. ద్యుమణిశ్రీచరమాద్రిఁ గ్రుంగ ఖగసందోహమ్ము లిమ్ముల్ మ్రాకులం
దమితోఁ జేరి కలంగెఁ గడు సాంద్రంబయ్యెఁ గోలాహలం
బు మహోదగ్ర మృగావళుల్ పరిభ్రమింపంగ స్వవాంఛాన
మ్ములఁ బైయినుఁ డేగఁగాఁగ వనకాంతాక్రాంతసంభోగయుక్

సీ. వేణిమిన్కులవేల్పు నెడలవంటవలంతి
చలిపోవఁదొడఁగెను కంబళమనంగ
మహసయ్యెఁ గొల్వసమయకాంత పర్చిన
జాంబవ తులసీకదంబ మనఁగ
హరితరోధన ప్రహ్లాన్నదాసకళిక
స్వైరదానళుల్బల తెంచుననఁగ
కెలిగుబ్బలుల పీడిచిలుపత్రేని బలం
బొడయుఁ జేరఁబలపొంది డాసెననఁగ
తే. గీ. నింగిఁ జెంగు మబ్బులిలకుడిగ్గ్రావ
నెలమిఁ జెలరేఁగి పురివిప్పి కలయఁ బాతి
నృత్యసమొనర్చు బర్హిగణ సార్థమనఁగఁ
వనముసాగఁదమిమీనుచు దచ్చికపల.

సావిత్రీ! ఈ సాంగత్యంబున దినమొక నిమిషముగాఁ జనుచున్నదిగదా!

సావి— ఆహా! ఆశ్రమమెంత ఘనముగానున్నది!

చిత్రా— తరుణీ! ఆశ్రమము నాకొక జ్ఞాపకము గలిగించుచున్నది. నీవు మాతండ్రి కొలువులకునాఁడు లోఁ ద్వారముల చూచి వచ్చినదినము నేను విరహాతిశయనమున కాచుకు నానాంటికు విశ్రమించియుండఁగా నాముగుడు సుకుమారి చిత్రపటము గొనివచ్చి యంతలో వేడుకజేసియుండెను.

సావి— అయ్యో! అసుమాలి కలకన్నను నాకు సాళ్వపురమునకుఁ బోయియున్నాను. అతని కంటె నాకుఁ గలిగెనో!

చిత్రా— సావిత్రీ! అతఁడు సాటిఘనుఁడు నా సమర్థుఁడు. ఎట్టైనను సాళ్వ పురమునకు నిరతము వచ్చును.

సావి— ఆతఁడుపోయి కొన్నిదినములో యాయెంగదా!

చిత్రా— ఏమీ— ఒక సంవత్సరమైనను గాలేదు. మనవివాహమైన మూఁడుదినములకు బోయెను. వివాహమయి నేఁడెన్నిదినములు గడచె? తత్పూర్వమునకు సంవత్సరము గాలేదు. అహా! సావిత్రీ! ఏమియు లెక్కపెడితివి!

సావి— ప్రాణకాంతా! మరేమియు లేదు. ఏదోయొకటి జ్ఞాపకమునకు వచ్చిన శంకను గలిగెను.

చిత్రా— ఏమి జ్ఞాపకము వచ్చెను.

సావి— ఇప్పుడేమియులేదు.

(లోపల ,,సత్యవంతా'')

చిత్రా—వచ్చితిని. మాతండ్రి పిలుచుచున్నట్లున్నది. పోయివచ్చెదను. (నిష్క్ర—మి)

అనుబంధము 24.

సావి—అకటా! నాప్రాణనాథుని సాంగత్యమునకుండి యెంతయు సుఖించియుంటిఁ గదా! ఇప్పుడు చెప్పనలవిగానిక్లేశ నామదికిఁ గలుగుచున్నది. ఆనాఁడు నారదుఁడు నాకాంతుని వివాహమయిన సంవత్సరమునకు మృతిగలుగువిధి యున్నట్టు గదా చెప్పెను? నేఁటికి నాలుగుదినములు తప్పంగా సంవత్సరము కావచ్చెను. నేనేమి చేయుదును? ఎందుఁబోదును? ఇఁక నాలుగుదినములకు నాకేమిగతి రాఁగలది యున్నదో కదా! అయ్యో! నేనింకెక్కడికిఁబోదును? (అనిలేచి తిరిగి కూర్చొని లేచి) నిప్పుద్రొక్కిన సింహమువలె నాకాలెందును నిలువకున్నదిగదా? ఏమియుఁ దోఁపకున్నది ఇఁక నేనేమి చేయఁగలను. నారదఋషి యానతిచ్చినతీరున నాలుగుదినములు శుద్ధోపవాసము చేసి తనుపదేశిత మంత్రము పునశ్చరణసేయుదును. పిదప దైవమున్నాఁడు.

కం॥ వరనారదమునిపుంగవులీ
లనిమిషులోపడనాకీలఁ బ్రాణముదు
ర్భరమునఁగావరిక్షా
లువేలుపులగిరిజఁ దలుమఱుఁదలంతుఁ ॥

(నిష్క్ర—మి.)



ద్వితీయాశ్వాసము-ద్వితీయరంగము.



సంయమనిపురి యముని కొల్వు.

[ప్రవేశము: యమదూతలు, చిత్రగుప్తుఁడు, యముఁడు.]

అనుబంధము ౨౯.

యమ—చిత్రగుప్తా! ఈప్రాణియేమి పాతకము చేసియున్నాఁడు?

చిత్ర—రాజా! ఇతని పాపములపరిమితములు-మోసములు చేసెను నిజము చెప్పినవాఁడు కాఁడు-అట్టివాఁడైన దైవచింతనయు [illegible] యుండి మత్స్యమాంసములఁ బాలుపెన్నులకలెఁ దినుచు వచ్చినాఁడు. పాప మూటలున్న యితనిశరీరముతోఁ బుట్టినది-పూర్వజన్మ సుకృతప్రభావమున [illegible] తప్పు చుట్టుకారముగలిగి యుండు మత్తుఁడై తలిదండ్రుల క్షేమము [illegible] యాదినపు [illegible] ములు [illegible] ధర్మమునకు భంగము కలిగించుచు వచ్చినాఁడు. ఇదిగాక మహాకాముఁడు—

యమ—చిత్రగుప్తా! ఇవికొలంది దోషములపయోనను [illegible] ఘోరమయిన పాతక మేదో దానిఁ జెప్పుము. దానికి తగిన శిక్ష విధించి [illegible] పంపుదము.

(నేపథ్యమున "వాసుదేవా! నారాయణా! [illegible]! హరీ")

[ప్రవేశము: సేవకుఁడు.]

సేవ—ధర్మరాజా! ద్వారమున [illegible] వచ్చి [illegible] యున్నారు.

యమ—కొంచెము తాళుమనుము. [illegible]

చిత్ర—ప్రభో! ఈశివుని పాతకము [illegible] చెప్పుటకు [illegible] కాకున్నది.

యమ—అయిన చేసియున్న [illegible] చెప్పుము.

చిత్ర—రాజా! దేవయాత్రాస్థానమునకు వచ్చిన [illegible] ద్రవ్యము హరించి యుపాయముల [illegible] చేసియున్నాఁడు.

యమ—దూతలారా! వీని కాలయాత్ర [illegible] సంవత్సరము ప్రేలఁదీయుఁడు. పిదప మరల [illegible] పంపుఁడు.

చిత్ర—నేఁడు భూలోకమునుండి వచ్చిన [illegible].

యమ—పిలిపింపుము.

చిత్ర—కింకరా! నేఁడు వచ్చిన [illegible].

యమ—కింకరా! వారలఁ బిలువుము.

[ప్రవేశము: నారదుఁడు.]

అనుబంధము 26.

యమ—(వందనముచేసి) నారదా! నేఁడేమి బహుదూరము వచ్చియున్నావు.
నార—కొన్ని సంగతులు నీవలన దెలిసికొనఁగోరి వచ్చియున్నాను.
యమ—సర్వవిదుఁడవైన నీకుఁ దెలియని విషయమున్నదా?
నార—జీవులపై నీశాసన మమోఘముగదా? అయినను ఏజీవముఁగాని నీవు హరింపక విడువవచ్చునా?

యమ—నారదా! ఆస్వాతంత్ర్యము నాకెక్కడిది?
నార—జీవము హరించిన పిదప మరల జీవదానముచేయు స్వాతంత్ర్యము నీకుఁగలదా?
యమ—అదియు నాకులేదు. అయినను, సురశ్రేష్ఠుఁడగు బ్రహ్మ నన్నీయధికారమున నియమించుచో నట్టి జీవదాన సామర్థ్యమెప్పుడైన నొకప్పుడు కలుగఁజేయ ననుగ్రహించినాఁడు.

నార—ఆస్వాతంత్ర్యమును నీవెప్పుడైనను వినియోగము చేసియున్నావా?
యమ—నారదా! జీవకోటుల పుణ్యపాపవిచారమునఁ గరుణయెఱుఁగని న్యాయరీతి నవలంబించి యుండఁగా నాకట్టి పక్షపాతముగలుగుట వాస్తవమెక్కడిది? ఇది యంతయు నిప్పుడేల?
నార—సాళ్వరాజగు ద్యుమత్సేనుని కుమారుఁడు చిత్రాశ్వుఁడను వాఁడు—
చిత్ర—రాజా! ఆపేరిప్పుడు నాపుస్తకమునఁ గన్పించుచున్నది.
నార—ఎందుకు?
చిత్ర—ఈసాయంకాలమున కాతనిమృతి కావలసియున్నది. మీరలడుగుచున్నారు!
యమ—ఆ చిత్రాశ్వుని విషయమేమి?
నార—ధర్మరాజా! నేను నిన్నొక్కటి వేఁడుకొనెదను. ఎన్నఁడుగాని నిన్నే కార్యమునకుఁగాని వేఁడలేదుసుమా?
యమ—అదియేమి?
నార—ఆచిత్రాశ్వునిభార్య సావిత్రిలోకవందిత పాతివ్రత్య విఖ్యాత. ఆమెపై నాకు మిక్కిలి యక్కటికము గలిగినది. నీవెట్లయిన ననుగ్రహించి యామెకుఁ బతిదానము చేయవలయును.
యమ—నారదా! ఇదేమడిగితివి?

అనుబంధము 27.

చం॥ సురముని నీ వెఱుంగవలె శోధితపాపవివేచనాధృతి
న్నిరతము దండనంబొసఁగ నేనును నేనిటనిల్పఁబెల్లమా
యురర హితధర్మ శాస్త్ర నిడనోడ సూహ్యవిదిజ్ఞలోకస్తుతే
వెరవిదియబ్బె నోటునను వీతఁడి సేయనిదే నమస్కృతుల్॥

ఈ కార్యమెన్నటికిని గాఁజాలదు.

నార — కరుణించి యెట్లయిన నీ కార్యముఁ జేయవలయు.

యమ — నీకు నమస్కరింతును ఆర్త్తికరుణయుఁ బక్షపాతమును నా కెన్నటికి గలుగవు.

నార — కరుణలేనిధర్మము కఠినధర్మముగదా ?

యమ — చిత్రగుప్తా ! ఇప్పుడెన్ని జీవులు తేఁబడినవి ?

చిత్ర — ఎనిమిదివేల యాఱునూటనాలుగు

నార — ధర్మరాజా ! నిను వేఁడి—

యమ — మఱి యొకరికొకరి రానిమ్ము

నార — ధర్మరాజా!

యమ — చిత్రగుప్తా ! ఈ సాయంకాలమున కింకెన్ని జీవులు రావలసియున్నవి!

నార — శమనా!

యమ — పుణ్యఫలమున్న వారిఁ దోడ్తెఁడెమ్ము

నార — కృతాంతా ! నేను బోయివత్తునా ?

యమ — చిత్రగుప్తా ! ఇప్పుడే వచ్చెదను. నారదా ! ఆశీర్వాదము. (నిష్క్ర-)

నార — ఆహా ! ఎంత కాఠిన్యమీ యమునికి! ఇతఁడు నాకొనర్చిన యవమానముఁ దీర్పకుం
గాని — ఏటికి ?

(యవనిక పడును)



తృతీయాఙ్కము-తృతీయరంగము.

సత్యలోకము బ్రహ్మసభ.

[ప్రవేశము: బ్రహ్మ, ఋషులు, నారదుడు.]

అనుబంధము 28.

బ్రహ్మ—తనయా! నారదా! ఇందుకు నేనేమి చేయఁగలను.

నార—జనకా! ఎట్లయినఁ గరుణింపవలయును. చిన్నతనమునుండి యింతయు ప్రేమభక్తుల పతివ్రతకు లోకమున సత్యధికమైన ఖ్యాతినిలువకున్న నేమి ప్రయోజనము? జగత్కర్తవగు నీకసాధ్యమేదికలదు?

బ్రహ్మ—పుత్రా! ఇతరుల యధికారగౌరవమున కొఱఁతగలుగునట్లు నేను వర్తింపవచ్చునా?

నార—తండ్రీ! ఇదేటిమాట! మార్కండేయుని విషయమై శ్రీశంకరుఁడు పూని శంకరుఁడిదే యముని యుక్కడంపలేదా?

బ్రహ్మ—నారదా! నీవేమఱియొకసారి యమునినుద్దేశించి—

నార—జనకా! వలనఁగాదు. అతఁడొనర్చిన యపచారమునకే నేను శపింపవలసియుండెను. ఏమో పోనిచ్చితిని, ఇదిమాత్రము నీవు చక్కఁజేయవలెను.

బ్రహ్మ—సనందనా! ఏమిసేయవచ్చును.

నార—జనకా! సంకల్పమాత్రమున జగత్సృష్టి యొనర్పు నీకనోపనము విషయము మున్నదా! అయమునియంతటి యీ శోకపరితాపమును బాపఁజేసినఁ జాలుఁగదా!

బ్రహ్మ—నీమాటకొఱకు ఇప్పుడే యధికశక్తిచే నందుకొరకు సృజించెద. కరుణా!—

[ప్రవేశము: కరుణ (స్త్రీరూపము).]

అనుబంధము 29.

కరుణ—కిం చనజాసన ధాతనిను
గొనియాడఁగ నలవియే మనుజనాచేఁగా
నాసనకార్యం జెప్పా!
పనిఁబంపుము దెప్పనివింతుఁ బొందసదిరా.

బ్రహ్మ—కరుణా! ఇటు రమ్ము. శాఖోపశాఖలుగా నేర్పడి సర్వప్రాణి మానసములనలంకరిం చఁగానున్న నిన్ను నేఁడొక యాకారముగా సృజించియున్నాను. నీవలన నాకొకపని కావలసియున్నది. చేయుదువుగదా!

కరుణ—ధాతా! ఇటు నీవాడిన నేనేమి చెప్పఁగలను.

బ్రహ్మ—లోకమునందున్న సర్వసుఖములఁ జూపుటకు నీవే కదా కారణభూతవు. ప్రతిప్రాణి మానసమునందు గాని నీవు నెలకొనిన నతనికలన సర్వజనులను సుపకారిగా నటింపఁ జేయుదువుగదా? స్వర్గసుఖమునకుఁ ఎక్కువ సోపానమునకు నీవుగదా సుధాభూతవు. నీవొసఁగు ప్రేమను గలిగిన నెట్టి జనులు గాని యోగ్యమగు పుణ్యములనైనఁ జేయఁగలరా? లోకమున నున్న యంధులకు, బధిరులకు, పంగువులకు దేహమనోబాధ్య పీడితు లందఱకు నీవు చేయుచున్న పరిణామము సుగమ గదా! నీవు ప్రవేశించిన నెట్టివాఁడైన గుండెను గాని కన్న పూసలై చేయఁజాలవా? స్వర్గమార్గమున సంచరింపఁగోరు న్యాయాధిపతులందఱు నిన్నుఁగదా తోడ్కొని పోవుచుందురు. రసాల కుసాల నవనవ ప్రవాళ కమనీయ కోమలమా ... , ... , ... , రాజాధిప, లోకాధిప, కరివదన, హరి వంద్య. పలుకు ... తేనెకుల ... పాలుపారు చిలుకల పలుకుల పలసిన కలికి ... యలరారు నిన్నుఁగని ... వారెవ్వరు! ఇతర విషయములెల్ల నిష్ప్రయోజకములు. ... యోగ్యులు నిమిషమాత్రము గలిగియుండుటకు కోరి ... తాముగాలేదా! ఇట్టివానిని నెంచకనే నీవు దేవలోకమున ... ! స్వర్గ సౌఖ్యముల బొందఁగోరు మానవుల కల్పలోక నిశ్రేణివి నీవేగదా! శక్తిగల ... మానసముల నీవుమాత్రము నిండియున్న లోకమున నెట్టిసుఖములును ... కలిగినను ... సుఖముల ... . పోషించిన వారి కందఱికిని సర్వసమత్వముఁ గలిగింతువుగదా! నిను ... ? మానవులకు మాన వత్వముఁ గలిగించుటకు భూతదయయే. అట్టిభూతదయయు నీవేగాదా. సర్వ ... అని ... యున్నవారికెల్లఁ ... నీవేమూలమవు. నీ ... గలిగిన వారు ... సంతానములవల్లను ... ప్రభావహీనుల సుఖములను కలిగింపఁ జేయుదువుగదా!

కరుణ—ధాతా! నీవు ... ? ఇప్పుడు ... యానతిమ్ము.

బ్రహ్మ—ఆహా! ... నీవిచ్చ యించవు. ఇది ... కావున నేను ... సంతసించెదను. ఈ ... పుత్రుఁడు ... సృజించితిని. ... నిన్ను సృజించితిని. ... యనిపించు ... నిర్వహింపఁగలవు.

శరణు — విధాతా! సేవకత్వము చేయుదును. సంకల్పమాత్రమున లోకసృష్టినొనర్చు నీవు నన్ను సృజించి నాయందు కుబ్జత్వమంటి మానసము సంయుతము చేయుచు నంగీకరించునట్టి శక్తినిచ్చియుండ నేనాకార్యము చేయుదునన్న నింతలో నామాశక్తి లేకున్నది! అంతయు నీప్రభావమే కదా?

అనుబంధము 30.

(యవనిక దిగజారును)



తృతీయాఙ్కము-తురీయరంగము.

అడవి.

[ప్రవేశము: సత్యవంతుఁడు]

అనుబంధము 31.

సత్య — సుతునికి నేమిపిచ్చిపట్టియున్నది. మూఁడుదినములనుండి శుష్కోపవాసము [illegible] నేఁడైనను పారణ మొనర్చుకున్నది. ఆ తపమాచులు [illegible], బహుమాలిన్. [illegible] చెప్పినను. ఈ ఘోరమగు నవరాత్రవ్రతమునకేమి కారణమో చెప్పకున్నది. ఆ [illegible] మూపుల [illegible] యుండుఁగాని. నా సేవయుండుఁగాని యించుకైన ఫేనము [illegible]. [illegible] మూపమంత యుమూతి ముఖము [illegible] హీనమై [illegible] నాలుగునాళ్లు [illegible] పస్తుండిన నిం [illegible] నిజము [illegible] మూఁ [illegible] నాతోఁ జెప్పుచున్నది. [illegible] సంవత్సర [illegible] నిశ్చయించి [illegible] ఇప్పుడు [illegible] ఏమియుఁ [illegible] నున్నది. [illegible] నన్నది. [illegible] నామములన్నియు [illegible] చున్నవి. [illegible]

అనుబంధము 31 a.

ఇప్పుడు [illegible] దో [illegible] ఇదియేమి [illegible] వచ్చుచున్నవి. ఏకాగ్రమగలిగ [illegible] యున్నది. ([illegible]) [illegible] పసరాలేదు. ఏమిది! ఈ [illegible] కనుపించసాగె! [illegible] ఇఁక [illegible] లను [illegible] వాయు [illegible] గలక్ష్మి [illegible] చున్నాను! ఇపుడున్న యుమరణ [illegible] కములని [illegible] నేమికారణ ...? [illegible] మాగాని లేదు. అహా! ప్రాణాలకు [illegible] ! [illegible] దైర్యము [illegible] వగు మనో [illegible] యట్టయిన [illegible] !

మానవుఁడు పుట్టియుండుట చచ్చుటకొఱకేకదా? చావునకు భయమేలయని మీ రప్పుడప్పు డనుకొనుచుండెడివారు. అనుకొనుటమాత్రమే కాక కాలమాసన్నమై నప్పు డీధైర్యమంతయు నెక్కడికో పోవునుకదా! కావున నెంతయుఁగాని తమతో పాయమును జూచుకొనక మూఢగుణమున భవితవ్యతను నమ్మియుంటిరా సుఖంపఁ జాలరు. (లేవఁబోయి) అహా! యేమిటి లేవఁజాలకున్నాను! ఆ కామినీమణి తను విడిచి పోవలదని నాతోఁజెప్పినమాట సరకుసేయక పోవచ్చినందువలననే యుండునా నాప్రాణములుగఁబోవుచున్నది? నాకు నేఁటితో బుద్ధిపుట్టె. ఎవరది? ఆహా! సావిత్రి యిక్కడికే వచ్చెఁగదా?

[ప్రవేశము: సావిత్రి]

తరుణీ! యిక్కడికేల వచ్చితివి. ఏటికిట్లు మూఢభావంబున నీనాలుగుదినములనుండి యుపోవాసము చేసియున్నావు? నేఁడేల కొంచెమైన మనమున నెమ్మదిలేనిదానిగ సంచలించుచున్నావు? మిక్కిలి కీడైన దగచుచున్నావు? ఇటు తపియించుట కేమిఁ నగునా?

అనుబంధము 32.

శా. రోలంబాలక నీముఖాబ్జమిదె యుగ్రగ్లానివాడెం దెనీ
లీలన్ జూడవిషాదభంగితమనోలీనంబుఁ జాటించుఁగా
జాలింజెందుకరంబదేమొ యుపవాసమ్ముల్గడింపంగనే
లోలాలంపట్యమదేలనిందెలమిమైయని శ్రాంతమేనుండఁగన్॥

రమణీ! నాపలిచంద్రములను విడిచి యేలవచ్చితివి?

సావి — వారి శుశ్రూషనొంతయుఁ జేసియే వారియనుమతిఁగైకొనివచ్చియున్నాను.

చిత్రా — కామినీ! నీతోఁజెప్పక వచ్చినందుకు నన్ను క్షమింపుము. అవశ్యముగ ఫలము సంయుతము నేనిప్పుడే తెలిసికొంటిని. నామనసంతయుఁగలవరమై లోకమంతయు మునిఁగి నట్టు మహావేదనఁ నాకగుచున్నది. అగిమోర్వఁజాలక పద్మాలను రాకలేనని యుండఁగా నీవే వచ్చితివి.

సావి — ఆయన కిప్పుడుగాఁ వేళలకుఁబోవుదము. సాయంకాలమగుచువచ్చె.

చిత్రా — పోవుదము. (లేచి—నడచి—కూర్చొని) అహా! కాంతామణీ! ఏమిటి? నా శరీరమంతయుఁ గంపముఁబొందఁగా లేవఁజాలకున్నాను. నామెడ విఱుగుచున్నది. నడచుటకేవ్రునకుమునుపు సింహాసనముపైనున్న నెప్పుడెంత హీనసత్త్వుఁడనై యున్నాను. అకటా! తలయంతయుఁ దిరుగుచున్నది. కొంచెము పండుకొందును. (సావిత్రియంకమునఁ బండుకొని) అలివేణీ! ఈసంకటము నేనెట్లు భరింతును? అకటా! ఎన్నఁడు నెఱుఁగను సుమా!

[ప్రవేశము: యమదూతలు.]

సావి—ఆహా! నాకిం కేమిగతి!

[ప్రవేశము: యముఁడు, దూతలు.]

యమ—ఇదేమాశ్చర్యము!

దూత—ధర్మరాజా! ఏమి చెప్పుదుము? ఎట్టిప్రాణులనైన నవలీల గ్రహించు మాకు వాని యొద్దకుఁ బోవుట యశక్యమైతోఁచి పోవలేకపోతిమి.

యమ—అయినఁ జూడ మరలుదము. (అని చిత్రాశ్వునియొద్దకు వచ్చును).

చిత్రా—అయ్యో! భయంకరము నైనదా! (చచ్చును).

సావి—(లేచి) మహాపురుషా! ఇట్టియద్భుతాకారమున వచ్చియున్న నీవెవరవు?

యమ—(ఆశ్చర్యమున) తరుణీమణీ! నీమహిమ యద్భుతము. ఎవరికినిఁ గానరింపని నన్నుఁ గనుఁగొంటివి. నేను పితృపతిని. ఈసత్యవంతుని ప్రాణాపహరణార్థమై వచ్చియున్నాను.

అనుబంధము 23.

సావి—ఉ. సన్నుతులోలిసల్పెద విచారపయోధి మునింగియార్తసా
సన్నపులూని తేల్చి నిజనాథుసజీవుఁగఁ జేసి కావవే
ఒన్నముధర్మ రాజదయఁ బాపముకాంతునిఁ గోలువోయినన్
క్రొన్ననబోణిజీవనము చాపముమాసిన చిత్రరేఖయా॥

అక్కటా! ధర్మరాజా! నమస్కరించి వేఁడికొందు ననుఁగాపాడుము.

యమ—తరుణీ! ఏమి వేఁడి యేమిప్రయోజనము. కాలము నెవ్వరును గాని తరింపఁజాలరు. పోయిబ్రతుము. (సత్యవంతుని ప్రాణము హరించి) నరకింకరా! ఈజీవునిఁ గొని రండు. (తలుపునకుఁ బోవ సావిత్రి వెంబడించును) (వెనుకకువచ్చి) తరుణీమణీ! నావెంట నేమిటికి వచ్చెదవు. రాకుము.

సావి—ధర్మరాజా! నీవుఁ గరుణలేనియప్పుడు నేనేమిసేయుదానను. నాపతితోడనే పోయెదను. (పోయిపడును).

యమ— అనుబంధము 24.

శా. బాలాజాలగళీ జలంగఁదక మేల్పత్యాశసి కేలను
ర్వేలంబాపఁ తాపమాత్మ్యముసమా [illegible] స్నతిన్
శైలాగ్రాగ్రజభక్తిఁగొల్చుచు పితానాతో నీ వాగ్వాదమున్
చాలన్ జాలవిధాత్రనాజ్ఞ [illegible] ॥

కమలాక్షీ! నీకుఁ దెలిసి యేమిప్రయోజనము [illegible].

సావి — కృతాంతా పతియున్న చోటికిఁ బోవక సతియొండు చోటికిఁబోవునా? నేను వచ్చి యేమిప్రయోజనమని యెంచుచుంటివు? అన్నిమార్గములను ధర్మమార్గముగదా శ్రేష్ఠము. అట్టిధర్మమునకు సత్పురుషులే మూలము. ధర్మాధిదేవతా సార్వభౌముని నిన్ను దర్శించుకొన్నపిదప నాకు శుభముగలుగక పోవునా?

అనుబంధము 24.

కం. నాతి, పతివెనుఁజనస
ద్గతియొకవెనిఁక నెటకేఁగఁగలనే విభుమా
నితిరమ్యగనినుఁబోలిన
పూతచరితలఁగనినంతఁబొసఁగుశుభంబుల్ ॥

యము — (స్వ) ఏమిది? ఎన్నఁడులేనిభంగి నాకిప్పుడు గొంచెముగొంచెము కరుణగలుగుచున్నది? (ప్ర) అబలా! నీప్రాగల్భ్యమునకు సంతసించితిని. నీపతిప్రాణముదప్ప నేదైనను వరమడుగుమిచ్చెదను.

సావి — సంయమనీశా! నాపతినిడిచి నాకుకే అర్థములు కలుగునా? అయినను మహామహుఁడవైన నీవు వరమిచ్చుచున్న మానరాదు. నాయత్తమామలు రాజ్యభ్రష్టులై యంధులై యరణ్యమున దుఃఖించుచున్నారు. వారికిప్పటియట్ల కన్నులను, రాజ్యమును గలుగునట్లను గ్రహింపుము.

యము — మగువా! ఇచ్చితిని. ఇంక మరిడిపొమ్ము. (వెలికిఁబోయినట్టుకు) అంగనామణీ! ఏల నామాటవినకున్నావు? (అగ్గియొకటి కొన్పించుచు) చూడుమా! ఇది వైతరణినది! దీనిదాఁటి రాఁజాలవు.

సావి — పరేతనాయకా! నేనేమి చేయుదును? నాప్రాణకాంతునిఁబాసి మనుఁజాలను. దీనిని దాఁటలేకున్న నిందే దహింపఁబడుదును.

(యముఁడు దాఁటును సావిత్రియు దాఁటును).

యము — ఔరా! యీశెన్ని మహిమ మద్భుతముగానున్నది. రమణీమణీ! కాలగతి నెవ్వరు తప్పింపఁగలరు. ఇంక నీపతిప్రాణముతోతి నాశరీరమున నెలకొల్పఁబడును. నీ వేమిచేసినను రాఁజాలవు.

సావి — దేవోత్తమా! ధర్మదేవతవగు నీవెట్టులుంగని ధర్మసూలున్నవా? దీనరక్షణము ధర్మాత్ముల చేయుదురా! నాపాపవిశేషంబున నీకుఁగరుణరాదు నాకు దేవతా తిలకుఁడవై జగదీశుఁడవై, ధర్మపాలుఁడవైన. నీకసాధ్యమేదికలదు?

అనుబంధము 25.

చం. అరుదుగ ధర్మసూక్ష్మముల నారయుభూమునఁ నేనె వాదుగా
శరణనశాస్త్రవాహితతి సైతముఁ బాష్పిపులాట్లఁ బాపితా
తురనదశౌ విరాళిమొదలొక్కటఁదీర్పఁగ వేఁడునోర్పుగాఁ
గరుణయొకింతలేక వెతఁగాలియవెట్టుఁ గృతాంతపాశియై ॥

యమ—శాంతోక్తులనెడి నీవచనామృతధారలచే నాయంతరంగమంతయు సమాశ్వాసము వహించెను.

అనుబంధము 87.

ఉ. మెచ్చితి నీవచస్సరణి మేదినిపేఁగడి వాలుగంట్ల మేల్
గచ్చులడంచు నీప్రవిమల ప్రమసీపతిభక్తి సంపదల్
కిచ్చకమారమంగొందు వరమిందమదెద్దియొ మానినీమణీ
క్రచ్ఛయఁగోరుమా ప్రియుని ప్రాణముఁదక్క సమున్నతైఖరిన్ ।

నీపతి ప్రాణముదక్క నింకేమైన వరము వేఁడుము ఇచ్చెదను.

సావి—జనకతనయా! వరమిచ్చెదనన్న నేను గాదనను. నాతండ్రి పుత్రసంతానము లేక-

యమ—నూఱుగురు కొడుకులనిచ్చితిని. ఇంక రాకుము పొమ్ము. (పోయివచ్చి) అమ్మా! నీకిహతయోగ మెక్కడ లభించెను. ఇది నాపురము. ఎవరికిని ప్రవేశింప సాధ్యము కాదింకఁబొమ్ము.

సావి—మార్తాండతనుజా! ఎన్నఁడుగాని నాపతిని నేను శాసింపఁజాలను. కర్పినాకు దూరమువంటను. ఎక్కడికి సాధ్యమైన నక్కడికే నాయంతరంగమగలను.

యమ—అయిన నీయిష్టము. కింకరా! లోపలికివచ్చి షట్కీలవాటమునుమూయుము.

కింకర—అంతకరాజా! ఇదేమిచోద్యము! ఎంతబలము వేసినను తలుపు గడియ లొంగకున్నది.

యమ—(ఆశ్చర్యమున స్వగతము) అహా! పాతివ్రత్యమహిమ నెవ్వరికిని సాధ్యము కానిదేది! అది యట్లుండఁగా నాకీమెయందున్నదినప్పటినుండియు ఏమో యొన్నఁడులేని కరుణ యుప్పతిల్లుచున్నది. బ్రహ్మ నాకొసఁగిన స్వాతంత్ర్యము నైనను నేఁడు వినియోగముచేయ బుద్ధికలిగియున్నది. [illegible] మగుఁగదా! అదియుఁగాక నాయమునితో నటుచేయనని చెప్పియున్నాను గనుక నగను. (ప్ర) తరుణీ! నీవనింద్యచరిత్రవు. అయినను నేనేమియుఁ జేయఁజాలను. మగిడిపొమ్ము.

సావి — యామ్యదిగీశా! సెలవిక్కడికిఁ బోయెదను. వివాహమైనది మొదలుదయమున మేలుకొన్న వెంటనే నిత్యవ్రతముగా పతిముఖదర్శనము చరణాభివాదనము మానక చేయుచున్న నేనుమగిడిపోయి యేఁ బెట్లుకాలుదును? అతనితోడి గతియే నాకుఁ గానిమ్ము. మఱియు మఱియు నీవు నాకేమియుఁ జేయఁజాలవని వదించుట నా పాపము వలననే కాక నీకుఁ జేయరానిదేదికలదు,

శా. పాపం బొక్కఁడెయుంగ నీవకరుణా పాథోధిగానేనమ్మన్
గాపాడంగదయ్యె నావిపులదుఃఖం బాఱ వేనంప వే
యాపన్నానన సత్పథంబు నదవాంగా లోకలేఖాప్తినే
వాపోవంగన వేడ్కఁ యాన యబలనే వైవస్వతా ప్రోవవే॥

యమ — అహా! నేనింకఁ గాఠిన్యము వహింపజాలను. కాంతారత్నమా! నీయుక్తి శక్తిగల తరుణుల నేనెన్నఁడు నెఱుంగను.

అనుబంధము 38.

శా. కాంతామానసవీథిఁ జొచ్చెఁ గరుణాకాంతుల్లసద్వృచ్ఛనీ
